క్లుప్తంగా

రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదానం చేస్తున్న సీఐ రామానుజులు

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కోవెలకుంట్ల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామానుజులు ప్రారంభించారు. 42 మంది యువకులతోపాటు సీఐ రక్తదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, సీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ రాధిక, ఈఓ గోపినాథ్, సచివాలయ కన్వీనర్ గద్దం వరప్రసాదరెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రూ.2లక్షల చెక్కు అందజేత



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న కమిషనర్, చైర్మన్

బేతంచెర్ల: నగర పంచాయతీలో పదిహేనేళ్లుగా వాటర్ వర్క్స్ విభాగంలో ఔట్ సోర్సింగ్ పై పని చేస్తున్న రహిమానుపురం దేవదానం కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు దేవదానం భార్య సంతోషమ్మకు రూ. 2లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, చైర్మన్ చలం రెడ్డి, వైస్ చైర్మన్లు నాగ వెంకటేశ్వర్లు, పర్వీన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులైన బాల తిమ్మయ్య, నాగరాజు, నాగలక్ష్మి, లక్ష్మలకు అవార్డులు అందజేశారు. కౌన్సిలర్లు మధు, చింతల నాగిరెడ్డి, ఇబ్రహీం, శకుంతల, అంజి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన సంస్థకు రూ.50వేల విరాళం



నగదు అందజేస్తున్న దాత వెంకటేశ్వరమ్మ కుటుంబ సభ్యులు

బనగానపల్లె రూరల్ : మండలంలోని టంగుటూరులో వెలసిని శ్రీ పెద్దమ్మ ఆలయ సమీపంలోని పెద్దమ్మతల్లి నిత్యాన్నదాన భవన నిర్మాణానికి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వెంకటేశ్వరమ్మ, ఆమె కుమారులు శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి రూ.50వేలను విరాళంగా సంస్థ నిర్వాహకులు రామ గంగిరెడ్డికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు కృష్ణవేణి, బిందుమతి, గీతిక, అశ్రీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత సమాజ సేవలో భాగస్వాములు కావాలి



ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ, వైద్యులు

బేతంచెర్ల: యువత సమాజసేవలో భాగస్వాములు కావాలని ఎస్‌ఐ శివ శంకర్ నాయక్, వైద్యులు చరణ్ రాజు, చంద్ర వంశీ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శేషారెడ్డి సీహెచ్‌సీ ఆవరణలో మండల ప్రజల సౌకర్యార్థం దివ్యాన్షి సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అయ్యన్న, సభ్యులు మాదన్న, సురేష్, మహేష్, సుబ్బరాయుడు, సుధాకర్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న దృశ్యం

అవుకు: మండల పరిధిలోని చనుగొండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైఎస్సార్ సీపీ నాయకులు వల్లపురెడ్డి రామిరెడ్డి ప్లేట్లను పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 50 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, సుంకిరెడ్డి, మహేశ్వర రెడ్డి, చిన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

అవుకు: మండల పరిధిలోని చెర్లోపల్లె సమీపంలో 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బాల మద్దయ్య శుక్రవార తెలిపారు. గ్రామ సమీపాన గనుల వద్ద అదే గ్రామానికి చెందిన ఎక్కల దేవి, రామాపురం గ్రామానికి చెందిన ఈడిగ శివమ్మ నాటుసారా అమ్ముతుండగా దాడి చేశామన్నారు. నిందితులు పరారీ కావడంతో వారిపై కేసు నమోదు చేశామన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి.



సమావేశానికి హాజరైన ముస్లిం మైనార్టీ సోదరులు

- వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా సీఎం జగన్ పాలన
- రూ.45 లక్షలతో నిర్మించిన షాదీఖానా భవనాన్ని ప్రారంభించిన మంత్రి బుగ్గన

డోన్ : ముస్లిం సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, ముస్లిం సోదరుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మహానేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు అన్నివిధాలుగా అండగా నిలిచారని, తండ్రి బాటలోనే తనయుడు సీఎం జగనన్న ముందుకు సాగుతున్నారన్నారు. ముస్లింల సోదరులకు వైఎస్సార్ కుటుంబ సభ్యులు ఆత్మ బంధువులని మంత్రి పేర్కొన్నారు. డోన్ పట్టణంలో రూ.45 లక్షలతో పునః నిర్మించిన షాదీఖానా భవనాన్ని శుక్రవారం రాత్రి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాదిఖానాలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీల సమావేశంలో మంత్రి ప్రసంగించారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలన్నింటినీ నూటికి నూరు శాతం నేరవేర్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేసిందన్నారు. ఉర్దూ పాఠశాలల ఏర్పాటు, మదర్సాల నిర్మాణానికి తోడ్పాటునిచ్చిందని వివరించారు. ప్రతి ముస్లిం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఈ సందర్భంగా ఉర్దూ అకాడమి డైరెక్టర్ ముర్తూజావలి పిలుపునిచ్చారు. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు ఫాతీమాబీ, గౌసియాబీ, షాధిక్, బోయ కళావతి, వెంకటేశ్వరమ్మ, బద్దల సుబ్బలక్ష్మీ, మౌలానా మాబుసాహెబ్, దవేస్‌ఖాన్, సయ్యద్ హుస్సేన్, హఫీజ్‌ఖాన్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి సబిహ పర్వీన్, ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షకూర్, ముస్లిం మైనార్టీ నాయకులు సీమతుల్లా హఫీజ్‌ఖాన్, కమిటీ అధ్యక్షులు దస్తగిరి, రబ్బానీ, రఫీ, మహబూబ్‌బాషా, అబ్దుల్లా, నాయకులు అన్వర్‌బాషా, మమ్మద్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బాబు చెప్పిందెప్పుడూ... చేయడు!

టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పిందెప్పుడూ చేయడని, అబద్ధాలతో పబ్బం గడపడం ఆయన నైజమని మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు. మాయమాటలో మభ్యపెట్టడడం బాబుకు మొదటి నుంచీ అలవాటేనని, ఎన్నికలు సమీస్తుండడంతో మళ్లీ కుట్రరాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలనే తపనతో అసత్యారోపణలకు పాల్పడుతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి అని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని గుర్తు చేశారు. పార్టీలు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందజేసిన ఘనత సీఎం జగనన్నదని, అయితే వైఎస్సార్‌సీపీ సర్కార్ ఏమీ చేయలేదంటూ బాబుతోపాటు టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైద్యం, విద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల వద్దకే పాలన సాగిస్తున్న సీఎం జగన్ ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ అండగా నిలువాలని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన పిలుపునిచ్చారు.

గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని



మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : స్థానిక బస్టాండ్ ఎదురుగా ఫోర్ లైన్స్ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీరామ వెంకటసుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి మహాత్మాగాంధీ నాయకత్వంలో అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా తీసుకొచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్‌ఫైజ్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ రవికుమార్, నూకలవెంకటసుబ్బయ్య, చక్రపాణి గుండా రవికుమార్, గోపాల్, వెంకటేశ్వర్లు, బింగిమళ్ల సుబ్రహ్మణ్యం, గుండా బాలాజీ గాథంశెట్టి, రమణయ్య, సురేష్, నూకల విజయుడు, రామకృష్ణ, యాగంటి ఆలయ చైర్మన్ తోటబుచ్చిరెడ్డి, పి రామచంద్రారెడ్డి, శివరామిరెడ్డి, బలరామయ్య, కర్నాటి సురేంద్రబాబు, పాలూరు శ్రీనివాసులు, రహీమాన్, కృష్ణ, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందుని విగ్రహావిష్కరణ



వివేకానందుని నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: స్థానిక వాసవీ బొమ్మిదాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం స్వామి వివేకానందుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. గతంలో ఉన్న విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడంతో కళాశాల చరిత్ర అధ్యాపకుడు నాగేశ్వరరెడ్డి కొత్త విగ్రహం ఏర్పాటుకు రూ. 35 వేలు విరాళమందించారు. నూతన విగ్రహాన్ని మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్‌రామసుబ్బారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వరరెడ్డి, కృష్ణదాసు, నరేంద్రనాథరెడ్డి, అన్నపూర్ణ, లహరి జ్యువెలర్స్ అధినేత కాల్వ నాగేశ్వరరావు, చిక్కేపల్లి ప్రసాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కొనసాగిన ఉరుసు వేడుకలు

ప్యాపిలి: మండల పరిధిలోని పోతుదొడ్డిలో మౌలాలి స్వామి ఉరుసు వేడుకలు శుక్రవారం కొనసాగాయి. షంషేర్ ఉత్సవంలో భాగంగా దర్గాలో భక్తులు ప్రత్యేక ఫాతెహాల్ సమర్పించారు. శనివారం జరిగే మౌలాలి స్వామి గ్రామోత్సవంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

అవుకు: మండల పరిధిలోని అన్నవరం గ్రామ రోడ్డు సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి రక్తగాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ట్రాక్టర్ బనగానపల్లె వైపు నాపరాళ్లను తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో అన్నవరం మెట్ట సమీపాన టైర్ పగిలి ట్రాక్టర్ తిరిగి పడింది. దీంతో అక్కడే ఉన్న అవుకు గ్రామానికి చెందిన రవి కాళ్లపై రాళ్లు పడడంతో రక్తగయాలయ్యాయి. దీంతో అతన్ని బనగానపల్లె ఆసుపత్రికి తరలించారు.

ఐదుగురిపై కేసు నమోదు

అవుకు: మండల కేంద్రం అవుకు గ్రామానికి చెందిన ఐదుమందిపై కేసు నమోదు చేశామని ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం శుక్రవారం తెలిపారు. ముస్లిం వీధికి చెందిన షేక్ జిలానీపై పాతకక్ష్యల కారణంగా అదే వీధికి చెందిన షేక్ కరిముల్లాతోపాటు మరో నలుగురు దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ప్యాపిలి: మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గుండాల చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపీఎస్, స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ పీవీ సునీల్ కుమార్, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. చిగుర్‌మాను సర్కిల్ నుంచి హుసేనాపురం వరకు బైక్ ర్యాలీ ఉంటుందని, 11 గంటలకు విగ్రహావిష్కరణ జరుగుతుందని వివరించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన దేవి జ్యువెలర్స్ అధినేత పెండేకంటి సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి దంపతులు కళాశాల అభివృద్ధికి రూ. లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ప్రతి ఏటా వచ్చే వడ్డీ మొత్తాన్ని ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు అందజేస్తున్నారు. గణ తంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత విద్యా సంవత్సరంలో సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 978 మార్కులు సాధించి జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో మొదటిస్థానంలో నిలిచిన అమృతతో పాటు మరో 15 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మద్దిలేటిస్వామి, అధ్యాపకులు రామలింగారెడ్డి, రామాంజులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న మంత్రి

బేతంచెర్ల: మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామ సమీపాన కర్నూలు ప్రధాన రహదారి ప్రక్కన్న రూ. 36 కోట్లతో బీసీ బాలుర రెసిడెన్సియల్ స్కూలు, కళాశాల, రూ. 8 కోట్లతో ఐటీఐ కళాశాల, రూ. 4 కోట్లతో ఎంఎస్ఎంఈ సెంటర్‌ను నిర్మించారు. ఈ మేరకు శనివారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించనున్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

వ్యక్తిపై కేసు నమోదు

సంజామల: బనగానపల్లె మండలం పాతపాడు గ్రామానికి చెందిన బోయ పరమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ నెల 23న బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన ఇమాంసా సంజామల గ్రామానికి గౌండ పనికి వెళ్లాడు. సాయంత్రం పని అనంతరం ఆటోలో గ్రామానికి బయలుదేరాడు.అటు నుంచి సంజామలకు వెళ్తున్న మరో ఆటో ముదిగేడు సమీపంలో ఎదురు ఎదురుగా వెళ్తుతున్న ఆటోలు ఢీకొన్నాయి. ఆటోలో ప్రయానిస్తున్న ఇమాంసాకు తీవ్ర గాయాలవ్వగా చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇమాంసా తీవ్రంగా గాయపడడంతో కుడి కాలు తీసేశారు. ప్రమాదానికి గురిచేసిన డ్రైవర్ బోయ పరమేష్‌పై బాధితుడి భార్య బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ తెలిపారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు



జాతీయ జెండాకు గౌరవవందనం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



గౌరవవందనం చేస్తున్న రాష్ట్ర వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి

బనగానపల్లె రూరల్ : గణతంత్ర వేడుకలు శుక్రవారం బనగానపల్లె నియోజవకర్గంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు విద్యా సంస్థలతో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. బనగానపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి కిశోర్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిశోర్ కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మానస వీణ, సీఐ కార్యాలయంలో సీఐ తిమ్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బనగానపల్లె, నందివర్గం పోలీసు స్టేషన్లలో ఎస్‌ఐలు రామిరెడ్డి తిరుపాల్, మార్కెట్‌యార్డు కార్యాలయంలో చైర్మన్ దీవెనమ్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మానస వీణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోడలు కాటసాని మేథాశ్రీరెడ్డి పాల్గొని జాతీయ జెండాకు గౌరవవందనం చేశారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

కోవెలకుంట్ల: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జూనియర్ సివిల్ జడ్జికోర్టులో న్యాయమూర్తి అబ్దుల్ రెహమాన్, మార్కెట్‌యార్డులో చైర్‌పర్సన్ కానాల కామేశ్వరమ్మ, కోవెలకుంట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రామానుజులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పకుమారి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మమ్మ తదితరులతో కలిసి ఎంపీడీఓ సయ్యదున్నీసా జెండాను ఆవిష్కరించారు.

సంజామల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జున రావ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నాగకుమార్, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరగాయి.

కొలిమిగుండ్ల: మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయికృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రమేష్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు తోట మల్లేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులకు కూలింగ్ వాటర్ బాటిళ్లను అందజేశారు.

అవుకు: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్ బాబు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. పశువైద్యశాలలో డాక్టర్ భారతీదేవి, మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మందా గుర్రమ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, ఈఓ అశ్విన్ కుమార్, ఎంపీడీఓ, సబ్ రిజిష్టర్ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.

డోన్ : డోన్ నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండా రెపరెపలాడింది. డోన్ ఆర్‌డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకటరెడ్డి, పోలీసు డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విద్యాసాగర్, ప్రభుత్వాసుపత్రిలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యశిల్ప జాతీయ జెండావిష్కరణ చేశారు. ఆంజనేయస్వామి కొండపై రూ.14లక్షలతో సౌత్‌వెస్ట్ మైనింగ్ సంస్థ ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ రాజేష్ ఆవిష్కరించారు.

డోన్ టౌన్ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందజేసిన ఏనిమిది మంది సిబ్బందిని ప్రసూతి విభాగం వైద్యురాలు రమ్యశిల్ప సత్కరించారు. డోన్ తాలూక వినియోగదారుల రక్షణ సంఘం అధక్షుడు ఏఈ నాగరాజు ఉత్తమ సమాజ సేవకునిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

డోన్ రూరల్ : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహంచారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, ఎంపీడీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : మండల కేంద్రం బేతంచెర్లతోపాటు గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ చలంరెడ్డి, కమిషనర్ రమేష్ బాబు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేశారు. పోలీసు స్టేషన్‌లో సీఐ ప్రియతం రెడ్డి, ఎస్‌ఐ శివ శంకర్ నాయక్, ఆరోగ్య కేంద్రంలో వైద్యులు చరణ్ రాజు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఎంపీడీవో వెంగన్న, పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ బాబుల్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, డీటీ సత్యదీప్ జెండా ఆవిష్కరణ చేశారు. జెండాను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఎగుర వేశారు.

ప్యాపిలి: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర వర్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, సర్కిల్ కార్యాలయంలో ఎస్‌ఐ రాజ్‌కుమార్, పీహెచ్‌సీలో వైద్యాధికారిణి వాణిశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్యాపిలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ పుష్పకుమారి



ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ సయ్యదున్నీసా



జెండా వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్



జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ పోతుల ప్రసాద్‌బాబు



జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమ్యశిల్ప



జెండా వందనం చేస్తున్న ఎంపీపీ



ఆంజనేయస్వామి కొండపై రెపరెపలాడుతున్న జాతీయ జెండా



బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ, పోలీసులు



ఆసుపత్రి సిబ్బందిని సత్కరించిన దృశ్యం



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న నాగరాజు



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



జెండా వందనం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ బుగ్గన